RNI NO. TELTEL 2023/90455


# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎటిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 01 సంచిక 439 ఆదివారం 18 మే 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana

## గాజాపై భీకర దాడులు 146 మంది మృతి



గాజాపై ఇజ్రాయెల్ జరిపిన భీకర దాడిలో 146 మంది పౌరులు మరణించగా, అనేక మంది గాయపడ్డారు. గత 24 గంటల వ్యవధిలో ఇజ్రాయెల్ వైమానిక దళం కురిపించిన బాంబుల వర్షంలో తీవ్ర ప్రాణనష్టం సంభవించినట్టు గాజా ఆరోగ్య శాఖ శనివారం తెలిపింది.

2

## సత్యం వైపు నిలబడని సమాజం

సామాజిక వ్యవహార్శైలిలో కొట్టోచ్చే మార్పు చోటు చేసుకుంది. ఈ క్రమంలో పౌరులు అత్యధిక సంఖ్యలో ఎక్కడా సత్యం వైపు నిలబడటం లేదని సుప్రీంకోర్టు ఆవేదన వ్యక్తం చేసింది. ఇది ఇప్పటి సత్యం అయితే ఇది ఆవేదనాయుతం అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.



**భయాలతో సామాజిక విలువలు అడుగంటుతున్నాయి**

**ఆవేదన వ్యక్తం చేసిన సుప్రీం కోర్టు**

2



## మహిళలు కోటీశ్వరులు కావాలి

**దేశానికి మహిళా శక్తి ఏంటో చూపించిన కాంగ్రెస్**

**అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణను మహిళలకే అప్పగించాం**

**ఇందిరా మహిళా శక్తి బజార్ రాష్ట్రానికి తలమానికం**

**సీఎం రేవంత్‌రెడ్డి**

2

కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ చేరుకోవాలంటే మహిళలు కోటీశ్వరులు కావాలని తెలిపారు. జూబ్లీహిల్స్‌జేఆర్సీ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన వీహబ్ వుమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రాంకి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

## భారీ చోరీ

**75 తులాల బంగారం, రూ.2.50 లక్షల నగదు అపహరణ**

**చాదర్‌ఘాట్ పీఎస్ పరిధిలోని ఓ వ్యాపారి ఇంట్లో దొంగతనం**

2




## నేడు జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష

**హాజరుకానున్న 2.5 లక్షల మంది విద్యార్థులు**

**వాచ్‌లు, హ్యాండ్‌బ్యాగ్‌లు, పర్సులపై నిషేధం**

2



## అమెరికాకు తలొగ్గిన మోదీ సర్కార్

**అందుకే మే 9న ఐఎంఎఫ్ మీటింగ్‌కు భారత్ గైర్హాజరు**

**రుణాలు మంజూరులో ఐఎంఎఫ్ పునరాలోచన చేయాలి**

2







## అక్రమ వసూళ్లే ధ్యేయంగా పనిచేస్తున్న సబ్ రిజిస్టర్

**నిఘా ఇక్కడ నిద్రపోతుందా..?**

**నిత్య కృత్యంగా మారిన.. వసూళ్ల దందా...?**

**ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నో రూల్స్ ...**

**ఓన్లీ మనీ కాసులు కొట్టు రిజిస్ట్రేషన్ పట్టు...?**

**డాక్యుమెంట్ రైటర్లతో తెరవెనక ఒప్పందాలు**

**అక్కడ అంతా పైసా వసూల్ రాజ్యం నడుస్తుంది**

**అందకారంలో జిల్లా అధికారులు...?**

**ఎందుకు ఇంత విచ్చలవిడి ఎవరిచ్చిన స్వేచ్ఛ ?**

**విచ్చలవిడిగా అక్రమ వసూళ్లు వసూళ్ళే ధ్యేయంగా పనిచేస్తూన్న సబ్ రిజిస్ట్రార్...?**



స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం 1 (మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక) మే18

నో రూల్స్ ... ఓన్లీ మనీ కాసులు కోట్టు రిజిస్ట్రేషన్ పట్టు డాక్యుమెంట్ రైటర్లతో తెరవెనక ఒప్పందాలు ఇది ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తంతు. అది ఒక ప్రభుత్వ కార్యాలయం.. అక్కడ అంతా పైసా వసూల్ రాజ్యం నడుస్తుంది అందకారంలో జిల్లా అధికారులు. అసలు ఖమ్మం జిల్లా రిజిస్ట్రేషన్ శాఖలో ఎందుకు ఇంత విచ్చలవిడి ఎవరిచ్చిన స్వేచ్ఛ ఎందుకింత అధికార ఇచ్చ. ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విచ్చలవిడిగా అక్రమ వసూళ్లు జాప్యం వహిస్తున్న జిల్లా అధికారులు . అక్రమ వసూళ్లే ధ్యేయంగా పనిచేస్తూన్న సబ్ రిజిస్ట్రార్. (మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక) వరుస కథనలలో భాగంగా వెలుగులోకి వచ్చిన మరీ కొన్ని సంచలనాత్మక నిజాలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగే అక్రమ వసూళ్లలో జిల్లాలోని పలువురు ప్రజా ప్రతి మిగతా 2లో...

## నెలాఖరులోగా మంత్రి వర్గ విస్తరణ

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నెలాఖరులో లేదా జూన్ మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణ ఉండవచ్చని సూచనప్రాయంగా తెలిపారు. శనివారం ఆయన నిజామాబాద్ జిల్లాకేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో మీడియాతో మాట్లాడారు.

2



## ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి కేరాఫ్ కొత్తగూడెం

**గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ కోసం ప్రయత్నం**

**ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయడమే లక్ష్యం**

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

2



మన ప్రజాప్రతినిధి
TELTEL12233
ఆదివారం 18-05-2025

## సత్యం వైపు నిలబడని సమాజం

న్యూఢిల్లీ మే 17 (ది టైమ్స్ ఆఫ్ తెలంగాణ)

సామాజిక వ్యవహారశైలిలో కొట్టొచ్చే మార్పు చోటు చేసుకుంది. ఈ క్రమంలో పౌరులు అత్యధిక సంఖ్యలో ఎక్కడా సత్యం వైపు నిలబడటం లేదని సుప్రీంకోర్టు ఆవేదన వ్యక్తం చేసింది. ఇది ఇప్పటి సత్యం అయితే ఇది ఆవేదనాయుతం అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. 2017 లో జరిగిన భివాండి కార్పొరేటర్ (కాంగ్రెస్) మనోజ్ మహత్రే హత్యోదంతంలో కేసువిచారణ క్రమంలో ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. అప్పటి హత్య ఘటనలో పలువురి వాంగ్మూలాలు ఇతరత్రా ఆధారాలు ఉన్నప్పటికీ , వేరే ఆధారాలపై మహారాష్ట్ర ప్రభుత్వం ఆధారపడి ఉంటోందని ప్రశ్నించారు. హత్యకేసులో ప్రధాన నిందితుడు ప్రశాంత్ భాస్కర్ మహత్రే బెయిల్ దరఖాస్తు విచారణ క్రమంలో న్యాయమూర్తులు సూర్యకాంత్, ఎన్ కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం స్పందించింది. ఈరోజుల్లో ఎవరు కూడా నిజాలను చెప్పేందుకు ముందుకు రావడం లేదని, భయాలతో సామాజిక విలువలు అడుగంటుతున్నాయని, ఈ కేసు క్రమంలో సాక్షులను బెదిరించే తంతు సాగుతోందని, అయితే విలువల క్షీణత నేపథ్యంలో సత్యం మరుగునపడుతోందన్నారు.

## భారీ చోరీ

హైదరాబాద్ మే 17 (ది టైమ్స్ ఆఫ్ తెలంగాణ)

హైదరాబాద్ చాదర్‌ఘాట్‌లో భారీ చోరీ జరిగింది. ఓ వ్యాపారి ఇంట్లోకి దూరిన ఆగంతకులు 75 తులాల బంగారు ఆభరణాలు, రూ.2.50 లక్షల నగదును దోచుకున్నారు. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం, బాధితుడు ఫహీముద్దీన్ భార్య అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం రాత్రి తన తల్లిదండ్రులను ఇంట్లో ఉంచి ఆసుపత్రికి వెళ్లిపోయాడు. ఇంటి వెనుక నుంచి లోపలికి ప్రవేశించిన దుండగులు ఫహీముద్దీన్ తల్లిదండ్రులు నిద్రిస్తున్న గదికి బయట నుంచి గొళ్లెం పెట్టి రాత్రి చాలా సేపు ఇంట్లోనే తిష్ట వేశారు.రాత్రి నుంచి ఇంట్లోనే : ఇంట్లోని ఫ్రిడ్జ్‌లో ఉన్న పండ్లను ఆరగించి బీరువాలో భద్రపరిచిన బంగారం, నగదుతో పాటు ఇతర వస్తువులను తీసుకుని ఉడాయించారు. తెల్లవారుజామున ఆసుపత్రి నుంచి ఇంటికి వచ్చి ఫహీముద్దీన్ వస్తువులు చిందర వందరగా ఉండటం చూసి దొంగతనం జరిగినట్లు గుర్తించి వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఘటనా స్థలానికి క్లూస్ టీమ్‌తో పాటు సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు చేరుకుని పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు.

## నేడు జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష..

హైదరాబాద్: మే 17 (ది టైమ్స్ ఆఫ్ తెలంగాణ)

ఐఐటీల్లో ప్రవేశాలకు నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష ఆదివారం నిర్వహించనున్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించే ఈ పరీక్షకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్షకు డిజిటల్ వాచ్‌లే కాకుండా అనలాగ్ వాచ్‌లు, హ్యాండ్‌బ్యాగ్‌లు, పర్సులను కూడా అనుమతించరు. విద్యార్థులు చెప్పులు, శాండిల్స్ మాత్రమే ధరించాలి. ఉంగరాలు, చెవిపోగులు, ముక్కుపుల్లలు, చైన్లు, నెక్లెస్‌లు, పెండెంట్‌లు, బ్యాడ్జీలు, హెయిర్ పిన్నులను ధరించొద్దు. విద్యార్థులు అడ్మిట్‌కార్డుతోపాటు ఒరిజినల్ ఐడీ ప్రూఫ్‌ను వెంట తీసుకెళ్లాలి. అడ్మిట్‌కార్డు మీద పేరెంట్స్ కూడా సంతకం చేయాల్సి ఉంటుంది. జేఈఈ మెయిన్‌లో క్వాలిఫై అయిన 2.5 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరుకానున్నారు. అడ్వాన్స్‌డ్‌లో సాధించిన ర్యాంకుల ఆధారంగా దేశంలోని ప్రతిష్ఠాత్మక ఐఐటీల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. రాష్ట్రంలో హైదరాబాద్‌తోపాటు ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, కోదాడ, కొత్తగూడెం, మహబూబ్‌నగర్, నల్లగొండ, నిజామాబాద్, సత్తుపల్లి, సిద్దిపేట, సూర్యాపేట, వరంగల్‌లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

## ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి కేరాఫ్ కొత్తగూడెం

కొత్తగూడెం మే 17 (ది టైమ్స్ ఆఫ్ తెలంగాణ)

దేశంలోనే ఏకైక ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి కొత్తగూడెం కేరాఫ్‌గా నిలిచిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ కోసం ప్రభుత్వ పక్షాన గట్టి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయడమే తన రాజకీయ లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉద్ఘాటించారు. సీతారామ ప్రాజెక్ట్ పనులు పూర్తి చేసి పది నియోజకవర్గాల్లో సాగునీరు అందిస్తామని చెప్పారు. సాగర్ నీళ్లు అందించని పక్షంలో రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి నీళ్లు అందజేస్తామని అన్నారు. శనివార కొత్తగూడెం, పాల్వంచలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటించారు.దేశంలోనే ఏకైక ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి కొత్తగూడెం కేరాఫ్‌గా నిలిచిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ కోసం ప్రభుత్వ పక్షాన గట్టి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పారిశ్రామికంగా తెలంగాణకే మణిహారమని చెప్పారు. భద్రాద్రి రామయ్య దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యంగా ఉండేలా రైల్వేలైన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. తెలంగాణ ఆయిల్ పామ్ హబ్‌గా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మారిందని అన్నారు. టెంపుల్ టూరిజం, ఏకో టూరిజం, ఇండస్ట్రీ టూరిజానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అపార అవకాశాలు ఉన్నాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. కొత్తగూడెం కలెక్టరేట్ వద్ద మూడు విద్యుత్ సబ్ స్టేషన్లకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎంపీ రఘురాం రెడ్డి శంకుస్థాపన చేశారు.

## నెలాఖరులో మంత్రివర్గ విస్తరణ!

### టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్



నిజామాబాద్), మే 17 : రాష్ట్ర మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నెలాఖరులో లేదా జూన్ మొదటి వారంలో ంంత్రివర్గ విస్తరణ ఉండవచ్చని సూచనప్రాయంగా తెలిపారు. నివారం ఆయన నిజామాబాద్ జిల్లాకేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఆశావహులు ఎంతోమంది ఉన్నారని బెర్తులు తక్కువగా ఉన్నాయని అన్నారు. కానీ చాలామంది క్యాబినెట్ విస్తరణపై ఆశలు పెట్టుకున్నారని చెప్పారు.పీసీసీ చీఫ్‌గా తనను కేవలం సలహాలు, సూచనలు మాత్రమే అడుగుతారని, తుది నిర్ణయం మాత్రం కాంగ్రెస్ హైకమాండ్, సీఎం రేవంత్‌రెడ్డి తీసుకుంటారని చెప్పారు. ఆలస్యమైనందున క్యాబినెట్ విస్తరణ జరిగితే బాగుంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి మార్పు ఉండదని, ఈ విషయంలో విపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయని తెలిపారు. మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలను వక్రీకరించారని చెప్పారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వారిపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. సోషల్ మీడియాపై తెలంగాణలోనూ మధ్యప్రదేశ్ తరహా చట్టం తీసుకువస్తామని చెప్పారు. ఈ నెలాఖరులో పూర్తిస్థాయిలో పీసీసీ కార్యవర్గం ఏర్పాటు చేస్తామని అన్నారు. మూడేండ్లు దాటిన చోట జిల్లా అధ్యక్షులను మారుస్తామని తెలిపారు.

## గాజాపై భీకర దాడులు 146 మంది మృతి

జెరూసలేం, మే 17: గాజాపై ఇజ్రాయెల్ జరిపిన భీకర దాడిలో 146 మంది పౌరులు మరణించగా, అనేక మంది గాయపడ్డారు. గత 24 గంటల వ్యవధిలో ఇజ్రాయెల్ వైమానిక దళం కురిపించిన బాంబుల వర్షంలో తీవ్ర ప్రాణనష్టం సంభవించినట్టు గాజా ఆరోగ్య శాఖ శనివారం తెలిపింది. గత 24 గంటల్లో జరిగిన దాడుల్లో 459 మంది పౌరులు గాయపడ్డారని పేర్కొన్నది. విస్తృతమైన దాడులు, దళాల సమీకరణ నిర్వహిస్తున్నట్టు ఇజ్రాయెల్ తెలిపింది.

# కోటి మంది కోటీశ్వరులే లక్ష్యం

హైదరాబాద్: మే 17 (ది టైమ్స్ ఆఫ్ తెలంగాణ)

కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ చేరుకోవాలంటే మహిళలు కోటీశ్వరులు కావాలని తెలిపారు. జూబ్లీహిల్స్‌జేఆర్సీ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన వీహబ్ వుమెన్ యాక్సిలరేషన్ ప్రోగ్రాంకి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలు సంస్థలతో వీహబ్ చేసుకున్న ఎంఓయూలకు సంబంధించిన పత్రాలను ఆయా కంపెనీల ప్రతినిధులకు అందించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ మహిళా శక్తిని తక్కువ అంచనా వేయదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. భారత మహిళా శక్తి ఏంటో ఇందిరాగాంధీ చూపించారని, సోనియా గాంధీ సుదీర్ఘంగా పార్టీని నడిపి తన సమర్థతను నిరూపించుకున్నారని పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం వల్ల మహిళలు రాష్ట్రంలో ఎక్కడి వెళ్లాలన్నా, సునాయాసంగా వెళ్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. వారివల్ల ఆర్టీసీ లాభాల్లోకి వెళ్లిందన్నారు. పాఠశాలలు, పిల్లలకు యూనిఫాంలు ఇలా ప్రతీది మహిళల చేత సమర్థవంతంగా నడుస్తోందని వివరించారు.హైటెక్‌సిటీ పక్కనే మూడున్నర ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి బజార్ రాష్ట్రానికి తలమానికంగా మారిందని చెప్పారు. పట్టణ ప్రాంత మహిళలు కూడా సెర్ప్‌లో చేరాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఆడబిడ్డలు వ్యాపారంలో నిలదొక్కుకుంటే కుటుంబాలు ఆర్థికంగా బాగుంటాయని అన్నారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలకు ఒక యూనిక్ ఐడీ కార్డు ఇస్తామన్నారు. మహిళల ఆరోగ్యం నుంచి సంపాదన వివరాలన్నీ తెలిపేలా యూనిక్ ఐడీ కార్డు ఉంటుందని స్పష్టం చేశారు. ఈనెల 21న ఇందిరా మహిళా స్టాళ్లను సందర్శించనున్న మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు : ఆడబిడ్డలకు రూ.500లకే సిలిండర్? అందిస్తున్నామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణను మహిళలకే అప్పగించామని, మహిళల ఆత్మగౌరవాన్ని పెంచేందుకు కృషి చేస్తామని మాటిచ్చారు. ఈనెల 21న ఇందిరా మహిళా స్టాళ్లను మిస్? వరల్డ్? కంటెస్టెంట్లు సందర్శిస్తారని వెల్లడించారు. సెర్ప్? సభ్యుల సంఖ్యను కోటి మందికి చేర్చాలని, మహిళలకు అండగా నిలబడతా ఆర్థికంగా ఎదగండని సీఎం రేవంత్? హామీ ఇచ్చారు. కార్పొరేట్? కంపెనీలకు డబ్బులు ఇస్తే తీసుకొని దేశం విడిచి పారితున్నారని, మహిళలకు ఇచ్చే ప్రతి రూపాయి వడ్డీతో సహా చెల్లిస్తున్నామని చెప్పారు. మహిళలు ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. కాగా అక్కడ ఏర్పాటు చేసిన అన్ని స్టాళ్లను సీఎం రేవంత్? రెడ్డి పరిశీలించి, ఆయా ఉత్పత్తుల గురించి విక్రయదారులను అడిగి తెలుసుకున్నారు.

# అక్రమ వసూళ్లే ధ్యేయంగా పనిచేస్తున్న సబ్‌రిజిస్ట్రార్

నిధులకి జిల్లా అధికారులకి సైతం వాటాలు అందుతున్నాయి అని జిల్లాలో గుసగుసలు. అంతే కాదు అసలు ఇంతకీ జిల్లాలో పలు కార్యాలయాలలో అక్రమ వసూళ్లు పరంపర నడుస్తున్నప్పటికి ఖమ్మం జిల్లా రిజిస్టర్ మౌనం వెనకాల కారణం ఏంటి ఎందుకు తాను తన అధీనంలో వున్న కార్యాలయాలలో జరుగుతున్నా అవినీతిని ఎందుకు పసికట్టలేకపోతున్నారు ఒక వేళ ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టార్ వెనకాల వున్న అదృష్య శక్తి ఎవరు అనే పలు అనుమానాలకి దారి తీస్తుంది రోజురోజుకు సబ్ రిజిస్టార్ కార్యాలయంలో అవినీతి రాజ్యమేలుతోంది.డాక్యుమెంట్ నంబర్లను రిజిస్టర్‌లో నమోదు చేయాల్సిన అటెండర్లు పెన్సిల్‌తో కోడ్ వేసిపంపుతారు రిజిస్టార్ క్యాబిన్ లోకి అది చూసిన రిజిస్టర్ ముఖ బాషలో సైగలు ద్వారా పరసంటెజిల పరంపర మొదలవుతుంది డాక్యుమెంట్ రైటర్లు నేరుగా స్లాట్ బుక్కింగ్ తో సంబంధం లేకుండా పలువురు బడా బాబులకి స్లాట్ బుక్కింగ్ చేసి స్లాట్ వచ్చినదాకా ఆగలేను అని కొందరికి మరీ సపరేటు రేటు పిక్స్ చేసారు అనే గుసగుసలు వినపడుతున్నాయి అంతే కాదు వారికీ అరకొర పత్రాలు ఎం అయినా లేకపోయినా ఆ ఏర్పాట్లు కూడా పుష్కళంగానే ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో కాసులు కొట్టు వెను వెంటనే రిజిస్ట్రేషన్ పట్టు అనే అనుమానాలు బలంగానే వినిపిస్తున్నాయి ఇప్పటికైనా జిల్లా అధికారి ఖమ్మం రూరల్ రిజిస్ట్రేషన్ కార్యాలయం పై రెప్పవాల్చేనా సబ్ రిజిస్టర్ పై చర్యలు తీసుకునేనా అని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ..

ఖమ్మం జిల్లా రూరల్ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో పరం పరిసెంటెజిల పరంపర తల రాత బాగోలేక అప్పులపాలై వున్న కొద్ది భూమిని తనకా రిజిస్ట్రేషన్ చేపించుకోవాలి అన్న రిజిస్టార్ కి సమర్పించుకోవాల్సిందే అతి త్వరలో మీ ముందుకు మరో ఎపిసోడ్ 2( మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక )లో వేచి చూడండి

# 'అమెరికా ఒత్తిడికి తలొగ్గిన మోదీ సర్కార్

**పాక్ రుణాలపై ఐఎంఎఫ్ సమావేశంలో మోదీ ప్రభుత్వం**

**'అమెరికా ఒత్తిడికి తలొగ్గింది – కాంగ్రెస్ ఆరోపణ**

ఢిల్లీ మే 17 (ది టైమ్స్ ఆఫ్ తెలంగాణ) పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ రుణం మంజూరు విషయంలో మోదీ సర్కార్ 'అమెరికా ఒత్తిడికి తలొగ్గింది' అని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ఉగ్రవాదులను ప్రోత్సహించే పాకిస్థాన్‌కు రుణాలు మంజూరు చేసే అంశంపై అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) పునరాలోచన చేయాలని రక్షణ మంత్రి రాజ్?నాథ్ సింగ్? కోరిన ఒక రోజు తరువాత కాంగ్రెస్ ఈ ఆరోపణలు చేయడం గమనార్హం."ఐఎంఎఫ్ ఎగ్జిక్యూటివ్ బోర్డ్ సమావేశంలో పాకిస్థాన్‌కు రుణాలు మంజూరు చేయడంపై చర్చ జరుగుతున్నప్పుడు మోదీ సర్కార్ అమెరికా ఒత్తిడికి తలొగ్గింది. అందుకే మే 9న ఐఎంఎఫ్ మీటింగ్‌కు భారత్ గైర్హాజరయ్యింది. మోదీకి ఎప్పుడూ భజనలు చేసేవాళ్లు, చీర్ లీటర్లు భారత్‌కు అందుబాటులో ఉన్న ఏకైక మార్గం ఇదేనని చెప్పారు. కానీ అది పూర్తిగా అబద్ధం. ఎగ్జిక్యూటివ్ బోర్డ్‌లో 'నో ఓటు' వేయడానికి అవకాశం ఉంది. 2016 సెప్టెంబర్‌లో ఉక్రెయిన్‌కు రుణం మంజూరు ప్రతిపాదన వచ్చినప్పుడు రష్యా నో ఓటు హక్కును వినియోగించుకుంది. 2005 సెప్టెంబర్ 11న జింబాబ్వే బహిష్కరణ అంశంపై భారత్ కూడా నో ఓటు వేసింది. ఏదేమైనా, సంకల్పం ఉంటే మార్గం ఉంటుంది. కానీ మోదీ సర్కార్, పాక్‌కు రుణాలు మంజూరు చేయడానికి ఐఎంఎఫ్ తీర్మానించినప్పుడు మిన్నకుండిపోయింది. కానీ ఇప్పుడు రాజ్‌నాథ్ సింగ్ దాని గురించి పునరాలోచన చేయాలని కోరడం విడ్డూరంగా ఉందని జైరామ్ రమేశ్, కాంగ్రెస్ కమ్యునికేషన్స్ ఇన్‌ఛార్జ్ జనరల్ సెక్రటరీ అన్నారు.మే 9న వాషింగ్టన్‌లో జరిగిన బోర్డ్ సమావేశంలో ఐఎంఎఫ్ పాకిస్థాన్‌కు 1 బిలియన్ డాలర్ల ఆర్థిక సాయం నిర్ణయించింది. దీనిని వ్యతిరేకించిన భారత్, ఇస్లామాబాద్ సదరు నిధులను ఉగ్రవాదుల మౌలిక సదుపాయాలకు తగినంత నిధులు సమకూర్చుకోవడానికివినియోగించవచ్చని పేర్కొంది.గుజరాత్‌లోని భుజ్ వైమానిక స్థావరాన్ని సందర్శించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, అక్కడి యోధులతో

## టీడీపి మండల అధ్యక్షుడిగా చాపల శ్రీను నియామకం...



మనప్రజాప్రతినిధి//కోదాడ:అనంతగిరి నూతన టిడిపి మండల అధ్యక్షుడిగా మండలంలోని ఖనాపురం గ్రామానికి చెందిన చాపల శ్రీను మరొకరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోదాడ టిడిపి పార్టీ కార్యాలయంలో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో,పార్టీ రాష్ట్ర పరిశీలకులు నాతాల సింహారెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.... తనపై నమ్మకంతో తనకు మరోసారి అవకాశం కల్పించిన కోదాడ నియోజకవర్గ టిడిపి పార్టీ శ్రేణులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతగిరి మండల వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలను సమన్వయ పరుచుకుంటూ గ్రామ గ్రామాన పార్టీని బలోపేతం చేస్తానని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సైతం టిడిపి పార్టీ తెలంగాణలో తమ సత్తా చాటుతుందన్నారు. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికీ ప్రతి గ్రామంలో టిడిపి పార్టీ కార్యకర్తలు నాయకులు ఉన్నారని ఆయన గుర్తు చేశారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలంగాణలో పార్టీ పూర్తిస్థాయిలో ప్రభావితం చేయనుందన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు పలువురు పార్టీ శ్రేణులు గ్రామస్తుల ప్రత్యేకంగా అభినందించారు.

## వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ




ప్రజా ప్రతినిధి కోదాడ :వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో ఈరోజు శనివారం హైదరాబాద్ వాస్తవ్యులు జల్లా నాగేశ్వరరావు హేమలత గార్ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ముకుందాపురం గ్రామంలోని ఇందిర అనాధ వృద్ధాశ్రమం లో మధ్యాహ్న అన్న ప్రసాద వితరణ(రుచి ఫ్యామిలీ రెస్టారెంట్) సహకారంతో జరిగింది.ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు యస్ యస్ రావు మాట్లాడుతూ దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షులు సేకు శ్రీనివాస రావు, సెక్రెటరీ పత్తి నరేందర్, కోశాధికారి వెంపటి ప్రసాద్, డిస్టిక్ ఇంచార్జ్ చల్లా లక్ష్మీ నరసయ్య, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఇమ్మడి సతీష్ బాబు, వృద్ధాశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, అనాధాశ్రమం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ స్టేడియం మంజూరి పట్ల బీజీసీసీ హర్షం

మనప్రజాప్రతినిధి రాజన్నజిల్లా తేది, 17 ,మే:రాజన్న సిరిసిల్ల జిల్లా క్రికెట్ అభిమానుల చిరకాల స్వప్నం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో క్రికెట్ స్టేడియం ఏర్పాటు త్వరలోనే నెరవేరబోతుంది.. సిరిసిల్ల పట్టణంలోని జిల్లా కలెక్టర్ ప్రాంగణం వెనుకాల ఐదు ఎకరాల స్థలాల ప్రభుత్వ భూమిని క్రికెట్ స్టేడియం నిర్మాణం కొరకు కేటాహిస్తూ ఆదివారం రోజున పట్టాని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా అందించానున్నారు.. ఈ సందర్బంగా సిరిసిల్ల పట్టణంలో క్రికెట్ స్టేడియం నిర్మానానికి చొరవచుపిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారికి మరియు కాంగ్రెస్ నాయకాలు కె కె మహేందర్ గారికి బతుకమ్మ ఘాట్ క్రికెట్ క్లబ్ అధ్యక్షుడు కొండికొప్పుల రవి కృతజ్ఞతలు తెలిపారు. మరియు బతుకమ్మ ఘాట్ క్రికెట్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.. అదేవిధంగా బతుకమ్మ ఘాట్ వద్ద ఉన్న క్రీడా ప్రాంగనాన్ని కూడా అభివృద్ధి చేయాలనీ కోరారు.. ఈ కార్యక్రమంలో బీజీసీసీ ప్రధాన కార్యదర్శి జంగిటి మధు సభ్యులు మరాఠి అజయ్ కుమార్, దూస మధు, బూర సుమన్, పారిపెల్లి రవికుమార్, తాడూరి శ్రీనివాస్, మారుపాక రాజు,తడుకల సురేష్, గంగయ్య మరియు క్రికెట్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు



కొండికొప్పుల రవి
బీజీసీసీ అధ్యక్షుడు



జంగిటి మధు
బీజీసీసీ ప్రధాన కార్యదర్శి

## బెల్ట్ షాప్ నిర్వహికుడు పై కేసు నమోదు



మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :బెల్ట్ షాప్ నిర్వాహకుడు అరెస్టు కొండపాక మండలంలోని బెల్టు షాప్ నిర్వాహకుడిని పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. అదేవిధంగా మండల పరిధి లోని అంకిరెడ్డిపల్లి గ్రామంలో త్రీ టౌన్ ఎస్ ఐ మల్లేశం విస్తృత తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి కనకయ్య ను అదుపులోకి తీసుకున్నారు. అతను వద్ద నుంచి 10 లీటర్ల మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఇప్పటికైనా మండలంలో చట్టానికి విరుద్ధంగా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి, మత్తు పదార్థాలు, అక్రమంగా మద్యం సరఫరా చేసే వారిపై, వ్యాపారం చేసే వారిపై రహస్యంగా సమాచారం సేకరించి పట్టుకొని కేసులు నమోదు చేస్తామని మండిపడ్డారు. ఈ సమావేశంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీహరి సిబ్బంది పాల్గొన్నారు.

## నంది కమాన్ పెట్రోల్ బంకు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు వ్యక్తి మృతి

మనప్రజాప్రతినిధి రాజన్నజిల్లా తేదీ, 17 ,మే :కరీంనగర్ రెండవ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వేములవాడ నంది కామన్ పెట్రోల్ బంక్ దగ్గర ఎక్సెల్ బండి పై నుండి స్వగ్రామమైన కొలనూరు వస్తుండగా వేములవాడ సిరిసిల్ల ప్రధాన రహదారి నంది కమాన్ సర్కిల్లో మారుతి సుజుకి షోరూం ముందు ఉన్న యూటర్న్ వద్ద కూన తిరుపతి తండ్రి నారాయణ, వయస్సు 45 సంవత్సరాలు కొలనూర్ గ్రామస్తుడు రోడ్డు క్రాస్ చేస్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు ఇట్టి విషయంలో కేసు నమోదు చేయనైనదని వేములవాడ పోలీసులు తెలుపరుమృతునికి భార్య లావణ్య (38) ,పెద్ద కొడుకు ఆదిత్య (19) చిన్న కొడుకు హేమంత్(17) క్షుతురు అక్షయ (15 )లు ఉన్నారు.



కూన తిరుపతి (ఫైల్ ఫోటో)




## ఎండల దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

### ఎంపీడీవో ఉమాదేవి



గుంటూరు,చేబ్రోలు మే 17 (మన ప్రజాప్రతినిధి) : పెరుగుతున్న,ఎండల దృష్ట్యా ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చేబ్రోలు మండల అభివృద్ధి అధికారి ఏ. ఉమాదేవి అన్నారు.ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ మూడవ శనివారం బీట్ ద హిట్ సేఫ్ అండ్ హెల్దీ ఇన్ సమ్మర్ కార్యక్రమం గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం, గుండవరం గ్రామంలో సర్పంచ్ చుక్క సాయి నాగేంద్రమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో ఏ. ఉమాదేవి మాట్లాడుతూ వృద్ధులు, చిన్నారులు ఎండ వేళల్లో బయటకు రాకపోవడం మంచిదనితెలిపారు. విధి నిర్వహణలో బయటకు వచ్చిన




వారు తమవెంట త్రాగునీరు ఉంచుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలో చలివేంద్రం ప్రారంభించి చల్లని త్రాగునీరు అందరికీ పంపిణీ చేసి రోడ్డు పక్కన మొక్కలు నాటారు. తొలిత గ్రామంలో మండల అధికారులు ఎండ వేడిని తట్టుకునేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించి గుండవరం ప్రధాన కూడలిలో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె శ్రీనివాస శర్మ , డిటి. శ్రీనివాసరావు,ఈవో. పి. ఆర్.ఆర్. డి టి ఉషారాణి, ఏఈఆర్డబ్ల్యూఎస్ పి శ్రీనివాసరావు, ఏపీడీ డ్వామా , ఏపీఎం శ్రీలక్ష్మి, ఎస్బిఎం మండల కోఆర్డినేటర్ , తెదేపా మండల అధ్యక్షులు మైలా వెంకటరామరాజు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు,కార్యదర్శి వై సౌజన్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

## బీసీల అభివృద్ధి.... కులగణనతోనే సాధ్యం

సూర్యాపేట :(మనప్రజాప్రతినిధి దినపత్రిక) : -బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు వ్యాఖ్య బీసీలు సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే కుల గణన ఒక్కటే మార్గమని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు. శనివారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీసీ కార్యాలయం బొమ్మగాని ధర్మభిక్షం భవన్లో జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశంలో పాల్గొని ప్రసంగిస్తూ.... దేశవ్యాపితంగా జన గణనలో కుల గణన నిర్వహిస్తే దేశంలోని బీసీల జీవితాల్లో వెలుగులు నిండుతాయని బీసీ హక్కుల సాధన సమితి గత దశాబ్ద కాలంగా చేసిన పోరాట ఫలితంగానే ఈ చారిత్రాత్మక నిర్ణయం జరిగిందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో చేసిన కుల గణనను రోల్ మోడల్ గా తీసుకొని కేంద్రం కూడా కులగణన ను చేపడతామని ప్రకటించిందని కానీ అది కేవలం పత్రికా ప్రకటనకి పరిమితం కాకుండా ఎప్పటినుంచి కులగణన ను చేపడతారో స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలను పక్కదారి పట్టించేందుకు అధికారంలో ఉన్న పాలకులు తరచూ



వాగ్దానాలు చేసి తప్పించుకు తిరుగుతుంటారని కానీ ఇక వారి ఆటలు సాగనివ్వమని ఇచ్చిన వాగ్దానం మేరకు దేశవ్యాప్తంగా కుల గణన జరిపి జనాభా దామాషా ప్రకారం బడ్జెట్లోనూ.... విద్యా వైద్య ఉపాధి రాజకీయ రంగాల్లోనూ రిజర్వేషన్ కల్పించాలని అందుకుతగు కార్యాచరణ రూపొందిస్తామని ఆయన తెలియ చేశారు.ఈ సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షుడు చిలక రాజు శ్రీను జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యల్లబోయిన సింహాద్రి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ జిల్లా కమిటీ సభ్యుడు సిరాపురపు శ్రీను బత్తిని శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

మన ప్రజాప్రతినిధి దినపత్రిక



# మతతత్వ బీజేపీ పార్టీ కి త్వరలోనే దేశ ప్రజలు బుద్ధి



మనప్రజాప్రతినిధి//సిద్దిపేటజిల్లా : - సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రటరీ ఎర్రబోలు రాజిరెడ్డి ఆధ్వర్యంలో..... కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ ని బీహార్ పోలీసులు హింసించి మరియు అంబేద్కర్ హాస్టల్‌లో దళిత విద్యార్థులను కలవకుండా ఎలా ఆపారో మనమందరం చూశాము, మోడీ మరియు నితీష్ కుమార్ లు రాహుల్ గాంధీ కి ప్రజలలో పెరుగుతున్న ఆదరణ చూసి ఎలాగైనా కాంగ్రెస్ పార్టీ దేశం లా లేకుండా చేయాలనే ఒక మతతత్వ బీజేపీ పార్టీ కి త్వరలోనే దేశ ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయం అని దానికి ఈ కేసులు, ఎఫ్ఎఆర్ లు స్పష్టమైన సంకేతం అని ఇప్పుడు, దర్భంగా పోలీసులు రాహుల్ గాంధీ గారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు వచ్చిన నివేదికలు వారి పాలిత రాష్ట్రాలలో బిజెపి-ఎన్డీఏ రాజకీయ ప్రతీకారం కొనసాగుతోందని రుజువు చేస్తున్నాయి రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డి గారి పిలుపు మేరకు ఈ రోజు సిద్దిపేట నియోజకవర్గంలోని ముస్తాభాద్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేయడం జరిగిందిలి ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రటరిలు ఎర్రబోలురాజిరెడ్డి బొమ్మల ప్రవీణ్ కుమార్ సిద్దిపేట అసెంబ్లీ ప్రెసిడెంట్ వాహబ్ సిద్దిపేట రూరల్ మండల అధ్యక్షుడు అనిల్ రెడ్డి ఉపాధ్యక్షుడు సంపంగి నవీన్ కుమార్ అజయ్ వాసర గయాసుద్దీన్ అజ్మత్ సాయి ప్రతాప్ నరేష్ వివిధ మండలాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రైవేట్ బడుల దోపిడీవి

**-ఎన్ బి ఎం ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్.**

**-పాఠ్యపుస్తకాల నుంచి షూస్ వరకూ జేబులకు చిల్లే!**



మనప్రజాప్రతినిధి//మేడ్చల్:విద్యను సేవగా కాక, వ్యాపారంగా మలచిన ప్రైవేట్ పాఠశాలలు తల్లిదండ్రుల జేబులకు చిల్లలు పెడుతున్నాయి. స్కూళ్లు ప్రారంభంకాకముందే విద్యాసామగ్రి అమ్మకానికి తెరతీసిన స్కూల్ యాజమాన్యాల దుర్మార్గాన్ని తల్లిదండ్రులు గట్టిగా విమర్శిస్తున్నారు.

పాఠశాలలు జూన్ 12న ప్రారంభంకానున్నా, ఇప్పటికే పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, షూ, యూనిఫాం, బెల్టు, టై వంటి వస్తువుల జాబితాను తల్లిదండ్రులకు అందజేస్తూ, వాటిని తప్పనిసరిగా తమ వద్దనే కొనాలని యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నారు. మార్కెట్ ధర కన్నా రెండింతలు ఎక్కువగా అమ్మకాలు జరుపుతూ, తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నారు.ఒకవైపు అధిక ట్యూషన్ ఫీజులతో భారం మోపుతుండగా, మరోవైపు విద్యాసామగ్రి పేరుతో మరింతగా దోపిడీ చేస్తున్నారు. విద్యాపై గౌరవాన్ని కలిగించే బదులు, విద్యార్థుల అవసరాల పేరుతో లాభం చూసే వ్యాపారంగా విద్యాసంస్థలు మారిపోయాయనే విమర్శలు వస్తున్నాయి.ఈ దుర్వినియోగాన్ని తీవ్రంగా ఖండించిన నేషనల్ బంజారా మిషన్ ఇండియా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్ మాట్లాడుతూ 'తల్లిదండ్రులను ప్రెషర్ చేసి తమ వద్దనే వస్తువులు కొనాలని బలవంతం చేయడం అనైతికం. ఇది విద్యాపై నమ్మకాన్ని దెబ్బతీసే చర్య. ప్రభుత్వం తక్షణమే ఈ దోపిడీకి చెక్ పెట్టాలి. ప్రతీ విద్యార్థికి నాణ్యమైన విద్య అందించే బాధ్యత ప్రభుత్వానిదే. ప్రైవేట్ పాఠశాలల మనవరితనానికి చెక్ పెట్టే విధంగా నిబంధనలు రూపొందించాలి" అని డిమాండ్ చేశారు తల్లిదండ్రుల శబల పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, ప్రభుత్వం దోపిడీ విధానాలపై విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకోవాలని రవి రాజ్ రాథోడ్ ప్రభుత్వాన్ని కోరారు. విద్య వ్యాపారం కాదని, అది హక్కు అని రవి రాజ్ రాథోడ్ గుర్తు చేశారు.

# స్కూల్ బస్సులకు తప్పనిసరిగా ఫిట్నెస్‌లు

**-స్కూల్ బస్సులకు తప్పనిసరిగా ఫిట్నెస్ లు చేయించుకోవాలి**

**-బస్సులలో అన్ని సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలి.**

**-మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ షేక్ జిలాని**



ప్రజాప్రతినిధి//కోదాడ :కోదాడ పరిధిలోనే ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల బస్సులపై అవగాహన కార్యక్రమాన్ని స్థానిక మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జిలాని ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసినారు.ఈ కార్యక్రమానికి కోదాడ పరిధిలోని స్కూల్స్ ఇన్చార్జిలు,యాజమాన్యాలు పాల్గొన్నారు.అనంతరం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జిలాని మాట్లాడుతూ స్కూల్ బస్సులకు తప్పనిసరిగా అన్ని కాగితాలు ఉండాలి వాటి ఫిట్నెస్ లు కూడా ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని అన్నారు.స్కూల్ బస్సులో పిల్లలకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు.ఫస్ట్ ఎయిడ్ కిట్టు తప్పనిసరిగా ఉండాలని అన్నారు.సీనియర్ డ్రైవర్లను లైసెన్స్ ఉన్న డ్రైవర్లని బస్సులకి అపాయింట్ చేసుకోవాలని అన్నారు.లేనిపక్షంలో అలాంటి బస్సులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్స్ యాజమాన్యాలు,ఇన్చార్జిలు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

# ద్విచక్ర వాహనాల ద్వారా శబ్ద కాలుష్యం కలిగిస్తే కఠిన చర్యలు



ప్రజాప్రతినిధి, కోదాడ: -డి.ఎస్.పి పట్టణములో ద్విచక్ర వాహనాల ద్వారా కాలుష్యం కలిగిస్తే వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి అన్నాడు శనివారం బుల్లెట్ వాహనాల ద్వారా కాలుష్యం చేస్తున్నారని పట్టుకొని వాటి 16 సైలెన్సర్లను పోలీస్ స్టేషన్ ఎదురుగా రోడ్డుపై రోడ్డు రోలర్ తో ధ్వంసం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ నిబంధనలు అతిక్రమించిన వాహనాలను నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు యువకుల్లో పరివర్తన తెచ్చేందుకు ఈ చర్యలు చేపట్టినట్టు పేస్ డిఎస్పితెలిపారు కాగా సైలెన్సర్లను ధ్వంసం చేస్తున్న సంఘటన స్థానికులు ఉత్కంఠంగా తిలకించారు ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ శివశంకర్ నాయక్ పట్టణ ఎస్సై రంజిత్ రెడ్డి ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ పాల్గొన్నారు

# ఫైనాన్షియల్ లిట్రసి పై శిక్షణ......

**-బాల్యం నుండి "ఆర్థిక అక్షరాస్యత" పరిజ్ఞానం అవసరం...**

**-ఫైనాన్షియల్ లిట్రసి పై శిక్షణ..**



ప్రజాప్రతినిధి//కోదాడ: కోదాడ పట్టణం పీఎం శ్రీ బాయ్స్ హై స్కూల్ నందు తెలంగాణ రైజింగ్ పాఠశాలవిద్యాశాఖ సారధ్యంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో ఆర్థిక సామాజిక విశ్లేషకులు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు బదుగుల సైదులు పాల్గొని మాట్లాడినారు, విద్యార్థులకు బాల్యదశ నుండే ఆర్థిక అక్షరాస్యతా పరిజ్ఞానం ఆర్థిక క్రమశిక్షణ విషయాలు అవసరమని తెలిపారు. పర్సనాలిటీ డెవలప్మెంట్ యందు విద్యార్థులకు ఫైనాన్షియల్ లిటరసీ పై ప్రాథమిక విషయాలు తెలియజేశారు. ప్రతి మనిషి నిత్యజీవితంలో డబ్బు అవసరం, డబ్బు అంటే ఏమిటి, ఆదాయం, వ్యయము, పొదుపు, సంబంధించిన విషయపరిజ్ఞానాన్ని విద్యార్థుల నుండి ప్రశ్న సమాధాన రూపంలో తెలియజేయడం జరిగింది. ఒక కార్యక్రమం నిర్వహణకు బడ్జెట్ ఎలా రూపొందించుకోవాలి, తల్లిదండ్రులు ఇచ్చిన పాకెట్ మనీ తో "మనీ మేనేజ్మెంట్," 50/30/20 అవసరాలు ,సరదాలు, పొదుపు, ఫార్ములాతో డబ్బును సద్వినియోగం చేసుకునే, "ఖర్చు చేయడం, పొదుపు చేయడం, ఇవ్వడం " ప్రాథమిక సూత్రాలను వివరించారు. పొదుపు ఎలా చేసుకోవాలి, పొదుపు చేసిన డబ్బు వలన కలిగే ఫలితం, వృధా చేయడం అంటే ఏమిటి, డబ్బులు సద్వినియోగం చేయడం, డబ్బును సంపాదించడం, ఖర్చు చేయడం, వస్తువులు వాటి స్వభావము ధరలలో మార్పులు, మార్కెట్, నాణ్యత, మనీతో మనిషికున్న సంబంధాలను స్పష్టంగా, సులభంగా, వివరణాత్మకంగా తెలియజేయడం జరిగింది. మనిషి, కుటుంబము, గ్రామం, రాష్ట్రం ,దేశం యొక్క అభివృద్ధిలో డబ్బు పాత్రను సంక్షిప్తంగా విద్యార్థులకు అర్థమయ్యేటట్టు తెలిపినారు. బాల్యం నుండి విద్యార్థి దశలోనే పొదుపు చేయటం ,ఆర్థిక క్రమశిక్షణ, పాటించటం డబ్బు విలువకు సంబంధించిన విషయ పరిజ్ఞానం అలవడితే జీవన నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం, వాస్తవిక ప్రపంచంలో సమస్యల పరిష్కారం అనుసంధానానికి ఫైనాన్షియల్ లిటరసీ పరిజ్ఞానం దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో బాల సాహితీవేత్త, రచయిత, విశ్రాంత ఉపాధ్యాయుడు పుప్పాలకృష్ణమూర్తి, డ్రాయింగ్ మాస్టర్ నిమ్మాది సురేష్, కంప్యూటర్ శిక్షకులు ఎస్. కె . ఆదిల్ ఉన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు







మనప్రజాప్రతినిధి//కోదాడ: -తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి,- కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డిమైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారి తల్లిదండ్రులపై, వాహన యజమానులపై చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. సోమవారం నుండి శనివారం వరకు స్పెషల్ డ్రైవ్ చేయబడుతున్నట్లు మైనర్లకు ఎవరైనా వాహనాలు ఇస్తే అటు ఓనర్లపైన ఇటు తల్లిదండ్రుల పైన కేసులు నమోదు చేస్తామన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే జరిగే ప్రమాదాలు అనే అంశంపై వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మైనర్ బాలికలు, బాలురలకు వాహనాలు ఇవ్వడం నేరమన్నారు..మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని, ఏదైనా ప్రమాదాలు జరిగితే అందుకు వారే బాధ్యులవుతారని చెప్పారు. రహదారి భద్రతలో భాగంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టి ప్రమాదాలను నియంత్రించడమే లక్ష్యమన్నారు. తల్లిదండ్రులు 18 ఏళ్లు నిండనీ పిల్లలకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్య నేరమన్నారు. 18 ఏళ్లు నిండి, డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాత మాత్రమే వాహనాలు నడపాలనీ తెలిపారు. పిల్లల పట్ల ఇష్టాలు ఉంటే వారికి వాహనాలు ఇవ్వకుండా... చదువులో మెరుగ్గా రాణించే విధంగా మోటివేషన్ చేయాలని అన్నారు.



ఇప్పటికే మైనర్ల డ్రైవింగ్ పై దృష్టి సారించామని అన్నారు. భవిష్యత్లో మరింత కఠినతరం చేస్తామనీ, తల్లిదండ్రులు గమనించి పోలీసు వారికి సహకరించి మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లో ఎవరూ కూడా వాహనాలు ఇవ్వద్దని చెప్పారు. కార్యక్రమంలో పట్టణ సీఐ శివశంకర్ నాయక్, ఎస్సై రంజిత్ రెడ్డి ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు....

# పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవాలు



మనప్రజాప్రతినిది//మెదక్: శంకరం పెట్ మండల పరిధిలోని సూరారం గ్రామంలో నిర్వహించే పెద్దమ్మతల్లి 16వ వార్షికోత్సవం సందర్భంగా మెదక్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి నేడు బండ్ల ఊరేగింపులో భాగంగా ప్రత్యేక పూజలు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మండల నాయకులు లక్ష్మారెడ్డి, అయ్యారి లక్ష్మణ్, చిలుక నాగరాజు, హేమచంద్రం, బందెల ప్రభాకర్, పడాల శ్రీనివాస్ గోవర్ధన్ రెడ్డి,సంజీవరెడ్డి సుధాకర్ నాయక్ తోట రమేష్ ప్రసాద్ గౌడ్ నరేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## హాస్పటల్ నిర్మాణానికి 20 లక్షలు మంజూరు చేసిన మంత్రి ఉత్తమ్

నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక): నేరేడుచర్ల మండల పరిధిలోని పత్తేపురం గ్రామ పంచాయతీ నందు 15 ఫైనాన్స్ నిధుల నుంచి గవర్నమెంట్ హాస్పటల్ సబ్ సెంటర్ కి 20 లక్షల రూపాయలు తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి చే నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి నిధులు మంజూరు చేయించారు. అట్టి హాస్పటల్ నిర్మాణ ప్రారంభోత్సవాన్ని శనివారం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రామారావు



ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పత్తేపురం గ్రామ కార్యదర్శి వెంకటరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సిద్ధ పంగ రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పారుపల్లి సత్యనారాయణ పత్తేపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల రాంరెడ్డి మేకల వెంకటరెడ్డి మల్లారెడ్డి మచ్చ గోపాల్ పిల్లుట్ల వెంకటయ్య మచ్చ మహేష్ మచ్చ వెంకన్న పీహెచ్ఎల్ ప్రమీల అరవింద్ శ్రీలత కావేరి తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు పడి ఇద్దరు చిన్నారులు మృతి





మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట /తూప్రాన్,మే 17: తూప్రాన్ మండల పరిధిలోని పడాల పల్లి గ్రామ శివారులో పిడుగుపాటుకు ఇద్దరు చిన్నారులు మృతి చెందగా, మరొక్కరికి గాయమైంది, పడాలపల్లి గ్రామానికి చెందిన, ప్రసాద్ (15), యశ్వంత్(13), గ్రామంలో ఉన్నటువంటి కుంట వద్ద పిల్లలతో ఆడుకుంటుండగా ఉరుములు, మెరుపులు కూడిన వర్షం కురిసింది, దీంతో చిన్నారులు చెట్టు కిందికి వెళ్ళగా, అప్పుడు చెట్టుపై పిడుగు పడడంతో చిన్నారులు అక్కడికి మృతి చెందారు, సంఘటన స్థలానికి చేరుకున్న తూప్రాన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## అంబేద్కర్ భవనం తక్షణమే నిర్మించాలి

మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట , మే 17:–లేదంటే ధర్నాలు, నిరసనలు చేస్తాం – దళిత సంఘాల డిమాండ్ అన్ని కుల వర్గాల సంఘాలకు సామూహిక భవన నిర్మాణ పనులు పూర్తయితున్న జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవనంకు కనీసం స్థల సేకరణ కార్యచరణ కొనసాగించడం లేదని ఎమ్మార్పీఎస్, డిపిఎఫ్ మాలమహానాడు సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. శనివారం నాడు స్థానిక టీఎన్జీవో భవన్లో ఏర్పాటు చేసే సమావేశంలో వారు మాట్లాడుతూ...జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవనం నిర్మాణం ఇంతవరకు కార్యచరణకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పది సంవత్సరాలుగా నిలిచిపోయిన అంబేద్కర్ భవనం తక్షణమే చేపట్టేందుకు స్థానిక ఎమ్మెల్యే రోహిత్ రావ్ చొరవ చూపి జిల్లా కలెక్టర్ కు సూచించాలన్నారు. అంబేద్కర్ భవన నిర్మాణ నిర్లక్ష్యానికి గల



కారణాలు లోపాలను అధికమించి భవనం సాధించుకోవడానికి ఇట్టి సమావేశంలో దళిత సంఘాల నాయకులు వివరించారు. దళిత సంఘల నాయకులు అంబేద్కర్ భవనం నిర్మాణమే లక్ష్యంగా భవిష్యత్తు ఉద్యమా కార్యచరణ ప్రకటిస్తూ పట్టణ వెల్కమ్ బోర్డు, రాందాస్ చౌరస్తా, హెడ్ పోస్ట్ ఆఫీస్ ప్రాంగణంలో యధావిధిగా రెండు అంబేద్కర్ విగ్రహాలతో పాటు ఒక జగ్జీవన్ రావ్ విగ్రహాన్ని అధికారికంగా ప్రతిష్టించాలని కోరారు. వచ్చే నెలలోపే ప్రతిష్టాపనలు చేయకుంటే దళిత సంఘాల ఆధ్వర్యంలో జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామన్నారు. కలెక్టరేట్ లో ఫిర్యాదులు ఇచ్చిన పట్టించుకోవడం లేదన్నారు దళిత ఎస్సి. సామాజిక ప్రయోజనాల పట్ల రాజ్యాంగ హక్కులను జిల్లా యంత్రాంగం అవహేళన చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు యాదగిరి, జిల్లా అధ్యక్షులు యాదగిరి, మురళి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అస్తరుగళ్ల బాలరాజ్, చెవిటి గట్టయ్య, సంజీవులు, రామస్వామి, ప్రభాకర్, శ్రీనివాస్, బుర్ర ప్రభాకర్, కొండి సామి, గోపాల్, సురేష్, జయరాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు

## మహిళల కోసం మహిళా రక్షణ చట్టాలు




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం :చేర్యాల బస్టాండ్ ఆవరణలో ప్రజలకు, మహిళలకు, మహిళల రక్షణకు, ఉన్న చట్టాల గురించి, జరుగుతున్న సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ సామాజిక రుక్మతల గురించి,అవగాహన కల్పిస్తూ హుస్నాబాద్ షీటీమ్ బృందం,సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి వాట్సప్ కు వచ్చే ఎలాంటి లింకులు ఓపెన్ చేయవద్దు ఎవరైనా బ్యాంకు అధికారులని మాట్లాడితే బ్యాంకు ఎకౌంటు డీటెయిల్స్ ఎవరికీ తెలుపవద్దు చాలా జాగ్రత్తగా ఉండాలి అనుకోకుండా ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 ఫిర్యాదు చెయ్యాలి,ఏదైనా సంఘటన జరిగితే మహిళలు మౌనం వీడి పోలీసులకు తెలియపరచాలి, ప్రజలకు మహిళలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.అవగాహన కల్పించిన హుస్నాబాద్ షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య మహిళ కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ,, చేర్యాల పోలీస్ స్టేషన్ బ్లూ కోల్ట్స్ సిబ్బంది

## సీపీఐ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

మనప్రజాప్రతినిధి//చేర్యాల, జనగామ: చేర్యాల : –వేచరేణి బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం చేయాలి,–సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. చేర్యాల మండలంలోని వేచరేణి గ్రామంలో శనివారం నిర్వహించిన సిపిఐ గ్రామ శాఖ 3వ మహాసభ సందర్భంగా పార్టీ జెండాను సీనియర్ నాయకుడు బింగి దుర్గయ్య ఎగురవేశారు. అనంతరం పార్టీ మండల కమిటీ సభ్యుడు కర్రే ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అందే అశోక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ఆవిర్భవించిన సిపిఐ ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ దేశవ్యాప్తంగా అలుపెరుగని పోరాటాలు నిర్వహించి కష్టజీవుల పక్షపాతి పార్టీగా నిలిచిందన్నారు. వంద సంవత్సరాల త్యాగాల చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనని అన్నారు. వర్షాకాలం వస్తే వాగుల్లోంచి నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహించడంతో గ్రామస్తులు బావుల వద్దకు చేర్యాల పట్టణానికి వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడిన విషయం తెలిసిందేనని, వేచరేణి బ్రిడ్జి నిర్మాణానికి ఒక కోటి 96 లక్షలు మంజూరైనప్పటికీ పనులు నత్తనడకన సాగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే సంబంధిత కాంట్రాక్టర్, ప్రభుత్వం స్పందించి బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి



చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, డివిజన్ నాయకులు జంగిలి యాదగిరి, నంగి కనకయ్య, నంగి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.వేచరేణి గ్రామ కమిటీ ఎన్నిక..గ్రామ శాఖ కార్యదర్శిగా ఎగుర్ల ఎల్లయ్య, సహాయ కార్యదర్శిగా బస్వరాజు నాగరాజు, ఎండి. హబీబ్, కోశాధికారిగా బండారి కనకయ్య, సోషల్ మీడియా అధ్యక్షుడిగా ఏగుర్ల నరేష్, ప్రచార కార్యదర్శిగా తరిగొప్పుల రాజయ్య, లను ఎన్నుకున్నారు



## ప్రజలు బాధ్యతాయుతంగా ఉండాలి

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక , చేర్యాల జనగామ నియోజకవర్గం : కొమురవెల్లి మండల కేంద్రంలోని ఎస్ఐ రాజు గౌడ్ తన సిబ్బందితో కలిసి అయినా పూర్ గ్రామ శివారులోని హనుమాన్ టెంపుల్ దగ్గర హనుమాన్ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ హనుమాన్ దీక్ష ఎంత నిష్టగా భక్తితో వ్యవహరిస్తున్నారో ఆ విధంగానే రోడ్డు భద్రతల పట్ల బాధ్యతగా భక్తితో వ్యవహరించాలని చెప్పడం జరిగింది అలాగే సైబర్ క్రైమ్స్ నేరాల,1930 గురించి అవగాహన కల్పించడం జరిగింది మరియు స్వాములు సామాజిక బాధ్యతతో గంజాయి తాగే వారి సమాచారం పోలీసులకు






చేరవేయాలని అసాంఘిక కార్యకలాపాలను నివారించడానికి బాధ్యతగా వ్యవహరించాలని హనుమాన్ స్వాములను ప్రత్యేకంగా కోరారు ఈ కార్యక్రమంలో కొమరవెల్లి ఎస్ఐ లింగంపల్లి రాజు, సిబ్బంది,ప్యాక్స్ చైర్మన్ కృష్ణ గౌడ్, వంద మంది కి పైగా హనుమాన్ దీక్షా స్వాములు పాల్గొన్నారు

# తరిగొప్పుల మండల కాంగ్రెస్ పార్టీలో
## తారాస్థాయికి చేరుకున్న విభేదాలు



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం :తరిగొప్పుల మండల శాఖ కమిటీ మరియు గ్రామ శాఖ కమిటీ, గ్రామ శాఖ అధ్యక్షులు పండుగ కనకయ్య గారి ఆధ్వర్యంలో వివిధ పత్రికల ప్రెస్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏమనగా మాజీ తరిగోప్పుల మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి మొన్న తరిగొప్పుల గ్రామ శాఖ కమిటీ నల్ల పోచమ్మ దేవస్థానం వద్ద ఏర్పాటు చేసుకున్న సమావేశాన్ని ఉన్నది లేనట్టుగా లేనిది ఉన్నట్లుగా వక్రీకరిస్తూ తరిగోప్పుల మండలంలో ఉన్న వివిధ గ్రామ శాఖల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను భయాందోళనకు గురిచేస్తూ ప్రెస్ మీటు ఏర్పాటు చేయడం జరిగింది. తరిగొప్పుల గ్రామ శాఖ వాళ్ళు తరిగొప్పుల మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాలపైన పెత్తనం చెలాయిస్తున్నారని మండలానికి చెందిన వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలకు నూరి పోస్తూ విచ్చల విడి రాజకీయం చేస్తూ... కార్యకర్తలను పక్క దారి పట్టిస్తున్నారు. మొన్న ఆ సమావేశంలో వగలబోయిన యాదగిరికి వ్యతిరేకంగా పాల్గొన్నటువంటి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై బిఆర్ఎస్ అండ్ బిజెపి పార్టీ తొత్తులు అని చెప్పి బట్ట కాల్చి మీద పడవేయడం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను భయాందోళనకు గురి చేయడం జరిగింది. తరిగొప్పుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కర్రే రజిని మొన్నటి అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎలక్షన్లో రాత్రనకా, పగలనకా, పార్టీ కోసం కష్టపడినటువంటి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అటెండర్ పోస్ట్ ఎల్జిబిలిటీ ఉన్నా కానీ జాబ్ ఇపించమని సహాయం కోరి వగలబోయిన యాదగిరి దగ్గరకు వస్తే ఆ పోస్టుకు ఎలిజిబులిటీ కలిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త విదవరాలు అని ఇద్దరు చంటిపిల్లలు ఉన్నారని చూడకుండా ఆమె వద్ద లంచం డిమాండ్ చేయడం జరిగిందని మరియు ప్రతిపక్ష నాయకులతో కుమ్మక్కై ఇతర పార్టీ వాళ్లకు ఈ పోస్ట్ ను అమ్ముకోవడం జరిగిందని స్వయంగా ఆమె ప్రెస్ మీట్ లో చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు మరియు మహిళా సంఘాలు, యువజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# మద్దూరు మండల ప్రభుత్వాసుపత్రిలో
## మందుల కొరత



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం : – సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆలేటి యాదగిరి గ్రామాలలో సబ్ సెంటర్ల కు బీపీ మందులు వెంటనే సప్లై చేయాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యుడు ఆలేటి యాదగిరి, జిల్లా వైద్య అధికారులను డిమాండ్ చేశారు. శనివారం రోజున సిపిఎం మద్దూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మద్దూరు మండలంలోని మద్దూరు , లద్నూరు ఉప కేంద్రాలను సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య ఉప కేంద్రాలలో టెల్మా ,అమ్లా బీపీ మాత్రలు మరియు 'డిపిటి 'మరియు ఇతర సంబంధించిన మందులు గత కొన్ని నెలలుగా గ్రామాలలోని సబ్ సెంటర్లకు సప్లై చేయకపోవడంతో బీపీ మాత్రలు లేక పేద ప్రజలు ఇబ్బందులు పడుతూ పక్షవాతానికి లోనవుతున్నారని దీనితో వారి జీవితాలు నాశనం అవుతున్నాయని వీటిని పట్టించుకోకుండా వైద్యాధికారులు నిర్లక్ష్యం చేస్తూ చోద్యం చూస్తూ వైద్యాధికారులు ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి బీపీ మరియు షుగర్ ఇతర మందులను వెంటనే గ్రామాలలోని సబ్ సెంటర్లకు సప్లై చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పిట్టల నరేష్ ఇట్టమైన పరమేష్, అల్ల కిష్టయ్య, ఆల్ల శివశంకర్ ,పుల్లూరి సురేష్ , ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ రోడ్డు పనులు



సదాశివాపేట//( ప్రజా ప్రతినిధి న్యూస్):ఈరోజు సూరారం గ్రామంలో ఎన్ఆర్జిఎస్ మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ రోడ్డు వరకు జరిగింది ఆ రోడ్డుకు మట్టి నిర్మాణం చేయడం ఈ కార్యక్రమంలో సూరారం గ్రామపంచాయతీ సెక్రటరీ శిరీష ఫీల్డ్ అసిస్టెంట్ రాజు ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ మొగ్గం పటేల్ బోయిని విట్టల్ గ్రామ పెద్దలు మహిళలు పెద్ద సంఖ్యలో రోడ్డు నిర్మాణం చేయడం జరిగింది

# హిందూ ఏక్తాయాత్ర
## విజయవంతం చేయండి



మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 17 మే : –హిందూ ఏక్తా యాత్ర మండల ఇంచార్జ్ గుజ్జ శ్రీనివాస్ ఇల్లంతకుంట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కార్యకర్తలు సమావేశం లో హిందూ ఎక్తా యాత్ర మండల ఇంచార్జ్ గుజ్జ శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందువులపై,హిందూ ధర్మంపై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టాలని అన్నారు.హిందువుల ఐక్యతను చాటి చెప్పాలని తెలిపారు. ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో హిందువులు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హిందూ ఏక్తా యాత్ర మండల కన్వీనర్ మామిడి హరీష్, మాజీ అధ్యక్షులు నాగ సముద్రాల సంతోష్,జిల్లా నాయకులు కొలనూరు ముత్తవ్వ, మండల నాయకులు తిప్పారపు శ్రవణ్ గుంటి మహేష్,వజ్జపల్లి శ్రీకాంత్,బూత్ అధ్యక్షులు తుమ్మనపల్లి కమలాకర్ రావు, దూది సుధీర్,చక్రాల కార్తీక్, గుంటి వేణు,సుధగొాణి శ్రీకాంత్, మంత్రి అరుణ్, పినీకాసి అనిల్ పాల్గొన్నారు.

# ఇరిగేషన్ శాఖ అధికారులు తో ఎమ్మెల్యే మట్టా





సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మే 16.:సత్తుపల్లి నియోజకవర్గం సత్తుపల్లి పట్టణం సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో సీతారామ ప్రాజెక్ట్ డిస్టిబ్యూటరీ ప్యాకేజ్ 6 క్రింద మొత్తం 35 డిస్టిబ్యూటరీ ఛానల్స్ వున్నాయి.. దీనికి మొత్తం 758 ఎకరాలు భూమి అవసరం ఉంటుంది. కానీ మాకు సత్తుపల్లి ప్రాంతం లో ఎన్టీఆర్ కెనాల్ వుంది. వీటి కింద కట్టుకాలువలు, ఓల్డ్ డిస్టిబ్యూటరీ ఛానల్స్ వున్నాయి....కానీ రైతులు ఆనాడు ఎన్టీఆర్ కెనాల్ కోసం, గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం భూములు అందించారు అని మళ్ళీ ఇప్పుడు రైతులు తిరిగి మరల భూములు ఇవ్వకుండా పాత డిస్టిబ్యూటరీ లను, ఓల్డ్ ఛానల్స్ ను రిపేర్ లు చేసి రైతుల పంట పొలాలకు నీరు అందించాలని, తద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి 200 కోట్ల రూపాయల వరకు మిగులుతుంది అని అసెంబ్లీ సమావేశం లో ప్రభుత్వ అధికారులకు వివరించారు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ..ఈ సమస్య పై తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి కి మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మంత్రి భట్టి కి, మంత్రి తుమ్మల కి, పొంగులేటికి మరియు సంబంధిత అధికారులకు వినతి పత్రం అందించి, సమస్య ను వివరించారు..దానికి గాను రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, పూర్తి సమాచారం, వివరాల కోసం ఆదేశించింది.. కావున శనివారం రోజు సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ రమేష్ బాబు , వాసంతి ఎస్ ఈ శ్రీనివాస్ రెడ్డి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్,మరియన్న డూప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మరియు ఇరిగేషన్ అధికారులు సమావేశం అయ్యారు..ఈ సమావేశం లో ప్రాజెక్ట్ కెనాల్, డిస్టిబ్యూటరీ ఛానల్స్ మరియు నీటి కాలువలు మరియు రైతుల పంట పొలాలకు నీరు అందించే కార్యక్రమం గురించి అధికారులు ఎమ్మెల్యే రాగమయి తో చర్చించడం జరిగింది.. ఎమ్మెల్యే రాగమయి ఆదేశాల తో ఎన్టీఆర్ కెనాల్, ఛానల్స్, డిస్టిబ్యూటరీ లు,గ్రామాల్లో నేరుగా నీటి కాలువ పరిస్థితులు పరిశీలించటం జరిగింది..

# కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం



మనప్రజాప్రతినిధి//చేగుంట మే 17:చేగుంట మండలం రుక్మపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బోయిని మురళి మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ యూవ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, అనంతరం దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం, 50కేజీ ల బియ్యం అందజేశారు ఈ కార్యక్రమంలో రుక్మపూర్ గ్రామ అధ్యక్షుడు అంజ గౌడ్,మ్యాకల పరమేష్,అక్కానగారి సాయికుమార్ మ్యాకల నాగయ్య , మ్యాకల స్వామి,చాకలి రమేష్,చిట్టపొరం భిక్ష గజ్జల సాయిలు,సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సప్తశతి మణిపూసలు పుస్తకాన్ని రచించిన వంగరి వెంకటేశం



మనప్రజాప్రతినిధి//అక్బర్ పేట్ భూంపల్లి:సప్తశతి మణిపూసలు" పుస్తకాన్ని రచించిన వంగరి వెంకటేశం ని అభినందించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ గౌరవ.శ్రీ.బక్క వెంకటయ్య ఈరోజు వెంకటయ్య స్వగృహంలో "సప్తశతి మణిపూసలు" పుస్తకాన్ని రచించిన వంగరి వెంకటేశం పుస్తకాన్ని చైర్మన్ వెంకటయ్య కి అందజేశారు.అనంతరం చైర్మన్ వెంకటయ్య పుస్తకాన్ని రచించిన వంగరి వెంకటేశం ని శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంలో చైర్మన్ వెంకటయ్య తో పాటు నాయకులు జన్నారెడ్డి,శాల ఎల్లం,వంగరి ఎల్లం,తాళ్ళ రాజు,క్యాతం నగేష్,ఇతరులు ఉన్నారు.